గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర్ నారాయణ

-

సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.159/2015

తీర్పు:

( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను)

ఇరువురి వాదనలు విన్నాము.

XXIV అడిషనల్ చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్, వారు ఐ.ఎ.సంఖ్య.23/2013లోని ఓ.ఎస్.సంఖ్య.853/2013 కేసులో తేది.05-12-2014. నాడు జారీ చేసిన ఉత్తర్వు వలన వ్యధ చెంది ఈ అప్పీలును దాఖలు చేసిరి.

దీనిలోని అప్పీలుదారుడు పైన చెప్పిన సూట్ ను, దాఖలు చేసి, తనకు రావలసిన మిగులు జీతమును తిరిగి సంపాదించుకొనుటకును, ఆజ్ఞాబద్ధమైన నిషేధాజ్ఞ ఉత్తర్వుతో, ప్రతివాదులు తనను విడుదల చేయు లేఖను మరియు తన అనుభవము గూర్చిన యోగ్యతా పత్రమును జారీ చేయుటకు ఆదేశము లివ్వవలెనని కోరెను . అట్టి సూట్ లో, పైన చెప్పిన ఐ.ఏ ను దాఖలు చేసి ఆజ్ఞాబద్ధమైన నిషేధాజ్ఞ ఉత్తర్వు ద్వారా ప్రతివాదులు విడుదల లేఖ మరియు యోగ్యతా పత్రమును జారీ చేయాలని ప్రతివాదులను ఆదేశించవలెనని కోరెను.అప్పీలు దారుని ప్రకారము, అతడు తేది.21-11-2012 నాడు రాజీనామాను ఒక నెల ముందు నోటీసుతో సమర్పించెనని, కావున తనను ఉద్యోగము నుండి తేది.20-12-2012 నాడు విడుదల చేయుటకు అర్హుడని పేర్కొనెను. ప్రతివాదుల వైపు కేసు ఈ విధముగాఉన్నది. ఒప్పందము యొక్క నిబంధనల ప్రకారము అప్పీలు దారుడు మూడు నెలల ముందుగానే నోటీసు ఇవ్వవలెను. అంతే గానీ, ఒకనెల నోటీసు కాదు. మరియు నియమ నిబంధనలకు, వ్యతిరేకముగా, అతను పదవి నుండి విడుదల చేయబడకుండానే,

వేరే కాలేజీలో ఉద్యోగములో చేరెను.

దిగువ కోర్టు వారు పిటిషన్ ను కొట్టివేస్తూ 05-12-2014 నాడు వివాదాంశ ఉత్తర్వును జారీ చేసిరి. ప్రధాన కేసులో విచారణ పూర్తి అయిన తరువాత మాత్రమే అప్పీలు దారు కోరిన ఆజ్ఞాబద్ధమైన ఇన్ జంక్షన్ను గూర్చి పరిగణించాలని ,అందు వలన అతడు విన్నవించుకొనిన ఉపశమనమునకు అర్హుడు కాదని తెలుపుతూ, అతని ఐ.ఏ.ని కొట్టివేసిరి.

కేసు విచారణకు వచ్చినపుడు, సూట్ 2013వ సంవత్సరము నాటిదనియూ, అప్పీలు దారుడు 64 సంవత్సరముల ముది వయస్సు గల వారనియూ, దిగువ కోర్టు వారు సూట్ ను త్వరితముగా పరిష్కరించుటకు వారికి ఆదేశము లివ్వవలెననియూ, అప్పీలు తరపు విద్యావంతుడైన న్యాయవాది, యుక్తము గానే విన్నవించెను. మొదటి ప్రతివాది తరపు న్యాయవాది దానికి అభ్యంతరము చెప్పలేదు.

అట్టి విషయము దృష్ట్యా, దిగువ కోర్టు వారిచ్చిన వివాదాస్పద ఉత్తర్వును స్థిరపరుస్తూ, సూట్ లోని వివాదము గూర్చియు, మరియు అప్పీలు దారుడి వయసు 64 సంవత్సరములున్నందుననూ, ఈ అప్పీలును పరిష్కరించుటయు, వీలైనంత త్వరగా, ముఖ్యముగా, ఈ రోజు నుండి 6 నెలల కాలములో సూట్ ను పరిష్కరించాలని దిగువ కోర్టు వారికి ఆదేశాలిచ్చుటయూ, సముచితమని మేము భావిస్తున్నాము.

పైన చెప్పిన దాని ప్రకారము, అప్పీలు పరిష్కరించబడెను.ఈ అప్పీలుకు సంబంధించిన ఇతర పిటిషన్లుంటే, అవి కూడా పరిష్కరించబడెను.ఖర్చులు లేవు.

న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి ఏ.శంకర్ నారాయణ

26 జూన్,2015